సర్వదర్శనం టోకెన్ల జారీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జేఈవో

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకు జరిగే వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన 9 కేంద్రాలను శనివారం జిల్లాకలెక్టర్ వెంకటరమణా రెడ్డి, టీటీడీ జేఈవో సదాభార్గవి పరిశీలించారు.సర్వదర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, బారికేడ్లను వారు పరిశీలించారు. ఈ కేంద్రాలవద్ద పోగయ్యే చెత్త ఎప్పటికప్పుడు తొలగించడానికి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పారిశుధ్య కార్మికులను నియమిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటరమణా రెడ్డి చెప్పారు. టీటీడీ ఆరోగ్యవిభాగం అధికారులు, టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ప్రత్యేక విధులకు నియమించిన టీటీడీ అధికారులు మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పని చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మరుగుదొడ్ల నిర్వహణ , తాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రతి కౌంటర్ వద్ద భక్తులకు టిఫిన్, అన్నప్రసాదాలు, టీ,కాఫీ, తాగునీరు నిరంతరంగా సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని జేఈవో సదా భార్గవి కలెక్టరుకు తెలియజేశారు. జనవరి 1 నుండి టోకెన్ల జారీ ప్రారంభించి కోటా పూర్తి అయ్యేవరకు నిరంతరంగా జారీ చేయడానికి ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశామని, వాటి నిర్వహణకు అవసరమైనంత మంది సిబ్బందిని నియమించామని ఆమె వివరించారు. రామచంద్ర పుష్కరిణి, ఇందిరామైదానం, శ్రీనివాసం, విష్ణు నివాసం, గోవిందరాజస్వామి సత్రాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసుల సహకారంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీటీడీ అధికారులకు సూచించారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశారని ఆయన చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా, టోకెన్లు ఏ తేదీ ఏ సమయానికి జారీ చేస్తున్నారనే వివరాలు భక్తులకు తెలిసేలా ఏర్పాటు చేసిన ఎల్ఈ డి స్క్రీన్లు సక్రమంగా పని చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ ఈ వెంకటేశ్వర్లు ,విజివో మనోహర్, డిప్యూటీ ఈవోలు గోవిందరాజన్ , సుబ్రహ్మణ్యం, డీఈవో భాస్కర్ రెడ్డి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్, ఐటి జీఎం సందీప్,ఈఈ లు మనోహర్, మురళి, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.భక్తుల సదుపాయం కోసం అన్ని టోకె న్ల జారీ కేంద్రాల్లో క్యూఆర్ కోడ్ సదుపాయం తిరుపతిలో ఏర్పాటు చేసిన 9 సర్వదర్శనం టోకెన్ల జారీ కేంద్రాల్లో భక్తుల సౌకర్యం కోసం క్యూఆర్ కోడ్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు తమ మొబైల్ లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ఎలా వెళ్ళాలో సూచిస్తుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో ఏర్పాటు చేసిన ఈ విధానం విజయవంతమైన నేపథ్యంలో తిరుపతిలో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని కోరడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2023ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలండర్ 2023 ను జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు వై.జె.పి ,ప్రసాద్ రెడ్డి మరియు వారి సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాసరావు , తిరుపతి జిల్లా సభ్యులు మధు బాబు, సుబ్బారాయుడు , రాజేష్, రవికుమార్, రమేష్ రెడ్డి , మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధ, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాంతి దుర్గ , రేవతి, వరలక్ష్మి హాజరు అయ్యారు.

పిఎంఈజిపి పథకం యువతకు వరం: డిఆర్డిఏ పిడి తులసి

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకంతో పరిశ్రమ లస్థాపనకు మంచి అవకాశం అని దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు.శనివారం చిత్తూరు డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ సూక్ష్మ చిన్న మధ్యతర హా పరిశ్రమల స్థాపనకు ఈ పథకం ఒక వరం లాంటిది అన్నారు. పరిశ్రమ ల స్థాపనకు ప్రభుత్వం ఆర్థిక మద్దతు తో పాటు సబ్సిడీ కూడా ఇస్తుందని తెలిపారు. అయితే లబ్ధిదారులు ఎంచుకునే పరిశ్రమల పై పూర్తి అవగాహనతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఎంచుకున్న ప్రాజెక్ట్ తో మంచి ఫలితాలు సాధించవచ్చునని చెప్పారు. ప్రాజెక్ట్ విజయవంతం అయితే మంచి లాభాలు తో పాటు పలువురికి ఉపాధి కల్పించవచ్చని తెలిపారు . ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత వీటిపై మక్కువ చూపుతే సత్ఫలితాలు సాధించే అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కె వి ఐ సి నోడల్ ఆఫీసర్ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం తో సులభతరంగా సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న అవకాశం ఉందన్నారు. ఈ పథకం ద్వారా తయారీ రంగ కార్యక్రమాలకు 50 లక్షలు సేవరంగా విభాగానికి మరో 20 లక్షలు వరకు బ్యాంకు రుణం పొందవచ్చునని, అలాగే మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తున్నారు. లబ్ధిదారుని వాటా కేవలం ఐదు నుండి 10 శాతం వరకేనని వివరించారు. 18 సంవత్సరాల పైబడి వయసు కలిగి ఉండి , 10 లక్షల పైబడి తయారీ రంగ పరిశ్రమలకు మరియు ఐదు లక్షల పైబడి సేవా రంగ పరిశ్రమల స్థాపనకు కేవలం ఎనిమిదో తరగతి పాస్ అయి ఉంటే చాలని తెలిపారు. ఎల్ డి ఎం శేషగిరి మాట్లాడుతూ యువతకు ఇది మంచి అవకాశం అని ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పరిశ్రమ లు స్థాపించే యువతకు బ్యాంకుల అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈవో బాబు రెడ్డి, ఎస్బిహెచ్ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ రావు, ఎస్ జి బి హెచ్ ఓ వెంకట రత్నం, ఐపిఓ సంజీవ, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ,డి ఆర్ డి ఏ డిపిఎం లు వెంకటేష్, రవి, ఇతర అధికారులు డి ఆర్ డి ఏ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, కర్నూలు జిల్లా మంత్రాలయం శాసనసభ్యులు బాలనాగిరెడ్డి, తెలంగాణ పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సెక్రటరీ శ్రీనివాస్ రాజు కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు,విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, సిఐ శ్రీనివాస్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు కాణిపాకం చరణ్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి టిటిడి స్థానిక ఆలయాలు ముస్తాబు

విశాలాంధ్ర- తిరుపతి : జనవరి 2వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి స్థానిక ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, అష్టదళ పాదపద్మారాధన సేవలను టిటిడి రద్దు చేసింది.జనవరి 3వ తేదీ ద్వాదశి నాడు ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్‌కు తిరుమంజనం, చక్రస్నానం జరుగనుంది.శ్రీనివాసమంగాపురంలో .జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 2 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 2 నుండి రాత్రి 8.30 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఈ సందర్భంగా జనవరి 2న ఆర్జిత కల్యాణోత్సవం రద్దు కానున్నాయి.అదేవిధంగా జనవరి 3న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.అప్పలాయగుంటలో.అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామున 3 నుండి 4 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 5 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరగనుంది. అనంతరం రాత్రి కైంకర్యాలు నిర్వహిస్తారు. జనవరి 3న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 7 నుండి 8 గంటల వరకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు.నారాయణవనంలో .నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామున 2 నుండి 4 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 4 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీవారి గ్రామోత్సవం, ఆస్థానం నిర్వహించనున్నారు.జనవరి 3న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.15 గంటల నుండి భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తారు.నాగలాపురంలో ..నాగలాపురం శ్రీ వేద నారాయణస్వామివారి ఆలయంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని వేకువజామున 2 నుండి 4 గంటల వరకు తిరుపళ్ళచ్చితో స్వామివారిని మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 4 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఉదయం 10 గంటలకు ఉత్సవర్లకు అభిషేకం, సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.అదేవిధంగా తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామాలయం, చంద్రగిరిలోని శ్రీ కోదండరామాలయం, కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయం, పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

భారీ స్థాయిలో అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర -గంగవరం: మండలంలోని దండపల్లి క్రాస్ వద్ద భారీ ఎత్తున అక్రమాంగా తరిస్తున్న అక్రమ మద్యం పట్టుబడినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం దండపల్లి క్రాస్ వద్ద వాహనాలను తనికీ చేస్తుండగా కర్ణాటక నుండి కారులో 2880 మద్యం బాటిళ్ల పట్టు బడ్డాయి వీటి విలువ ఏడు లక్షల రూపాయల విలువని తెలిపారు ఏడు మంది నిందితులను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. తిరుమల వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో కొత్త సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, అందరి కలలు సాకారం కావాలని, అన్ని రంగాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలియజేసారు.

పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - చంద్రగిరి: దేశంలో ఎక్కడా లేని విధంగా పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చంద్రగిరి మండలంలోని ఎ.రంగంపేట, చంద్రగిరి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8 వ తరగతి చదివే విద్యార్థులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతులమీదుగా పంపిణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనమామ కానుకగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్యాబ్ లు జగన్ మోహన్ రెడ్డి పంపించారని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడమే ముఖ్యమంత్రి ఉద్దేశం అన్నారు. బాగా చదవాలి బాగా ఎదగాలి అన్న ఆలోచనలో భాగమే ఈ ట్యాబ్ లు పంపిణీ అన్నారు. చంద్రగిరి మండలంలో 706, తిరుపతి రూరల్ మండలంలో 716, ఆర్సీపురం మండలంలో 333 మంది పిల్లలకు ట్యాబ్ లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రూ.16వేలుతో ట్యాబ్, రూ.16వేలుతో బైజూస్ కంటెంట్ , మొత్తంగా రూ. 32 వేలు విలువ గల ట్యాబ్ లను అందిస్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారన్నారు ఈ పంపిణీ బహుమతిని సద్వినియోగం చేసుకొని వున్నత శిఖరాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర -చిల్లకూరు: పంటలు సాగుచేసేరైతులు రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహయకులద్వారా జనవరి 12వతేదీలోగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. ప్రసాదరావు రైతులకు సూచించారు. శనివారం ఎన్ఆర్ పల్లి రైతు భరోసా కేంద్రం పరిదిలోని పంట పొలాలను పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహయకులు పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంట నమోదు చేసుకున్న రైతులకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ పిపి దనంజయరెడ్డి , మండల ఎవో జి. భవాని, విఏఏ మనోహర్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ టోర్నమెంట్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి : సంక్రాంతి పండగ సందర్భంగా తిరుపతిలో భగత్ సింగ్ క్రికెట్ కబాడీ సెటిల్ టోర్నమెంట్లు జనవరి 6 7 8 తేదీల్లో ఇస్కాన్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా ఈరోజు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ ఉచిత ట్యూషన్ సెంటర్ లో టోర్నమెంట్ కి సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది.లి ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయ చంద్ర జిల్లా అధ్యక్షుడు ఎం నరేంద్ర మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరూ ఆనందంగా గడుపుకోవాలి సందర్భంగా యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి ఆటల్లో ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. దీనికి అందరూ విరివిరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.క్రికెట్ టోర్నమెంటుకు999 ఎంట్రీ ఫీజు నిర్ణయించడం జరిగింది. ప్రైజ్ మనీగా విన్నర్ కు 7777 రన్నర్ కు 4444 ఇవ్వడం జరుగుతున్నది అదేవిధంగా కబాడ్డి కి షటిల్ కూడా ప్రోత్సాకరమైన బహుమతులు ఇవ్వడం జరుగుతున్నది. ఇందులో పాల్గొనదల్చుకున్న వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు 9441630 723 799 77 07177 కోరుతున్నా ము.గో దపత్రికను ఆవిష్కరించిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు విజయ్ అనిల్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో పెద్దపంజాణి విద్యార్థికి 20000 బహుమతి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్దపంజాణి నందు పదవ తరగతి చదువుతున్న ఎం కిరణ్ కు రోజు సాయంత్రం చిత్తూరు జిల్లా కేంద్రం డిఆర్డిఏ సమావేశం మందిరం నందు ఎం జ్ఞానేందర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు-విదేశీ వ్యవహారాలు గారు మరియు చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్ర వర్మ గారి చేతుల మీదుగా 20000 నగదు బహుమతిని అందజేశారు.గుర్తింపు పొందిన ఎం కిరణ్ ను పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి హేమలత మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

అయ్యప్ప గారి పల్లి సచివాలయంలో సందర్శించిన ఎస్బిసిసి జిల్లా కోఆర్డినేటర్ గాంధీరెడ్డి

విశాలాంధ్ర - ఐరాల: చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు జడ్పీ సీఈవో సూచన మేరకు పూతలపట్టు మండలంలోని అయ్యప్ప గారి పల్లె సచివాలయ పరిధిలోని అయ్యప్ప గారి పల్లి, అంద్రవారి పల్లి ఎంపీపీ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్ గాంధీరెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు రక్తహీనత, బాల్యవివాహాలు, వాటి చట్టాలు, దిశ యాప్, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత గురించి వారికి అవగాహన కల్పించారు. తర్వాత ఎంపీపీ పాఠశాలల సందర్శించి విద్యార్థులకు చేతులు శుభ్రత పై అవగాహన కల్పించారు. తర్వాత అంగన్వాడీ కేంద్రంలో వైయస్సార్ కిడ్స్ గురించి వాటి ఆవశ్యకత గురించి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించి వారు మాత్రమే వాటిని తినేలా చేయాలని తద్వారా వారికి రక్తహీనత రాకుండా అరికట్టడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

వైఎస్ఆర్సిపి రాష్ట నాయకులు తలుపులపల్లిబాబురెడ్డి

విశాలాంధ్ర ఐరాల: పూతలపట్టు నియోజక వర్గం పట్టభద్రులు తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర నాయకులు తలుపుల పల్లిబాబురెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు సూ చన మేరకు శ్యాంప్రసాద్‌రెడ్డి తర పున రాధాకృ ష్ణారె డ్డి,సాయి, పూతలపట్టు మండలం తలుపులపల్లి గ్రామం వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు బాబు రెడ్డి నివాసం వద్ద కర పత్రాలు అందజేసి, ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం ఉపాధ్యక్షుడిగా సుబ్రమణ్య ఆచారి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : చిత్తూరు జిల్లా వీఆర్వోల సంఘం ఉప అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం ఆచారిని ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు అయినా తెలిపారు ప్రస్తుతం ఆయన మండలంలోని రాయలపేట పంచాయతీ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారు సుబ్రమణ్య ఆచారి జిల్లా విఆర్ఓ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు పెద్దపంజాణి మండలం పంచాయతీ విఆర్వోలు శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు : జిల్లా ఎస్పి .పరమేశ్వరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పి .పరమేశ్వరెడ్డి వారి నూతన సంవత్సర, వైకుంఠ ఏకాదశి,మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. రాబోవు పండుగ పర్వదినాలు, వేసవికాలం సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి. 1.మీరు పండుగల సందర్భంగా గుళ్లకు వెళ్ళేటప్పుడు వీలయినంత వరకు ఆభరణాలు ధరించకుండా, ఎక్కువ డబ్బు దగ్గర ఉంచుకోకుండా పోవలెను. 2. పండుగల సందర్భంగా మీరు మీ స్వగ్రామాలకు వెళ్ళేటప్పుడు మీ ఇంట్లో ఉన్న బంగారు, వెండి, డబ్బును బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవలెను. మీరు మీ సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇచినట్లయితే పోలీసు వారు మీ ఇంటికి కెమెరా అమార్చుతారు. వీలయితే మీరు లేని సమయంలో మీ బంధువులు మీ ఇంట్లో ఉండే ఏర్పాటు చేసుకోవలెను. 3.పండుగల సందర్భంగా మీ స్వగ్రామాలకు బస్సులు,రైళ్ళలో ప్రయాణం చేసేటప్పుడు వీలయినంత వరకు బంగారు ఆభరణాలు ధరించకుండా, ఎక్కువ డబ్బు దగ్గర ఉంచుకోకుండా ప్రయాణం చేయవలెను. ఒకవేళ మీరు మీ నగలు,డబ్బు మరియు విలువైన వస్తువులను బ్యాగులలో వుంచుకొన్నట్లయితే మీ బ్యాగును కత్తరించిగాని, మిమ్మల్ని మరేవిధంగా గాని మీ దృష్టిని మరల్చి మీ విలువైన వస్తువులను దొంగతనం చేసే అవకాశం ఉంది. కాబట్టి మీరు ప్రయాణ సమయంలో మీ బ్యాగులు తగు జాగ్రత్తగా ఉంచుకోవలెను. 4.రాబోయే వేసవి కాలం సందర్భంగా మీరు వాకింగ్ చేయునప్పుడు బంగారు ఆభరణాలు ధరించకుండా వాకింగ్ చేయవలెను. స్త్రీలు వీలయినంత వరకు గ్రౌండ్ లో వాకింగ్ చేయకుండా మీ నివాస ప్రాంతంలో వీధులలోనే సమూహంగా వాకింగ్ చేయవలెను. 5.బ్యాంకుల నుండి నగదు తీసుకొని వచ్చేటప్పుడు మీ మోటారు సైకిల్, కార్లలో డబ్బు ఉంచుకొన్నట్లయితే మీరు మార్గమధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా మీ ఇంటికి రావలెను. ఒకవేళ మీరు మార్గమధ్యలో ఏదైనా పనిమీద మీ వేహికల్ పార్కు చేసి పోయినప్పుడు మీ వేహికల్ లెగ్గేజ్ సెల్ఫ్ ను పగులగొట్టి గాని, మీ కారు అద్దాలను పగులగొట్టి మీ డబ్బును దొంగలిస్తారు.ఎక్కువ వయసు అయిన వారు బ్యాంకు లో డబ్బు తీసుకురావాల్సి వస్తే వారు వారికి తోడుగా ఇంకొక మనిషిని బ్యాంకుకు తీసుకొని పోవలెను. మీరు బ్యాంకు నుండి డబ్బు తీసుకుని వచ్చేటప్పుడు మీ దృష్టిని మరల్చే దానికి మీ ముందు డబ్బు వెదజల్లి ఆ డబ్బు మీదని చెప్పి మీరు ఆ డబ్బు కోసం వంగినప్పుడు మీ వద్ద ఉన్న బ్యాగును లాక్కొని వెళతారు. అదే విధంగా మీ వేహికల్ లో డీజిల్ లీక్ అయింది అని వారే చెప్పి మీరు మీ వేహికల్ దిగి చూసుకునే లోపు మీ డబ్బును దొంగలించుకొని పోతారు.అదే విధంగా మీరు ధరించిన బట్టలపై ఏదయినా అసహ్యకరమైన పదార్థం పూసి వారే సదరు విషయం మీకు చెప్పి మీరు సదరు అసహ్యకర పదార్థాన్ని కడుక్కోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీ డబ్బున్న బ్యాగును లాక్కెళ్ళతారు.5. బ్యాంకు ల వద్ద మీరు డబ్బుకోసం మీ కార్డు ఉపయోగించి ఏదైనా సాంకేతిక కారణాల వల్ల మీకు నుండి డబ్బు రాకుంటే మీకు డబ్బు తీసుకునేందుకు సహాయకుని మాదిరి వచ్చి మీ కార్డు ను సదరు మోసపూరిత వ్యక్తి తీసుకుని తన వద్ద వున్న డూప్లికేట్ కార్డు మీకు యిచ్చి అప్పటికే తెలుసుకున్న మీ పిన్ నంబర్ తో మీ అకౌంట్ లోని డబ్బు డ్రా చేసుకుంటారు.6. మీకు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ కార్డు టైం అయిపోయింది మీ కార్డు రెన్యువల్ చేసుకోవలెనని బ్యాంకు ఆఫీసర్స్ మని చెప్పి మీ ఆధార్ నెంబర్ మరియు మీ కార్డు పిన్ నెంబర్ మరియు నెంబర్లు మీ నుండి తెలుసుకొని మీ అకౌంట్ లోని డబ్బును మీకు తెలియకుండా డ్రా చేస్తారు.పై విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు వారి విజ్ఞప్తి.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

జిల్లా ప్రజలందరికీ 2023 నూతన ఆంగ్ల సంవత్సర మరియు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

విశాలాంధ్ర -తిరుపతి :2023 నూతన ఆంగ్ల సంవత్సర దినం సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కె.నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాష్ట్ర పర్యాటక, యువజన క్రీడా శాఖా మాత్యులు ఆర్.కె.రోజా, చిత్తూరు, తిరుపతి ఎంపీ లు రెడ్డప్ప, డా.మద్దిల గురుమూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, శాసన మండలి సభ్యులు, జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి, జే.సి. డి.కే. బాలాజీ, డి ఆర్ ఓ శ్రీనివాస రావు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ భోగ భాగ్యాలతో సంపూర్ణ ఆరోగ్యంతో మంచి వర్షాలు పడి రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ వేడుకలు శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు.

విద్యా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి విద్యా సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, తద్వారా కార్పోరేట్ తరహా విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి పేర్కొన్నారు.శనివారం డి ఆర్ డి ఏ సమావేశపు మందిరంలో ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 20 మంది ప్రతిభావంతులైన 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున స్కాలర్ షిప్ లను చిత్తూరు, పలమనేరు, జి.డి.నెల్లూరు, పూతలపట్టు మండలాల్లోని విద్యార్థులకు పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు- నేడు ఇలా ఎన్నో పథకాలు విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. నేటి పోటీ ప్రపంచం లో అమ్మాయిల్లో పోటీ తత్వం ఎక్కువగా ఉన్నదని, ఇది స్వాగతించ దగ్గ విషయమని, పోటీతత్వంతో విద్యలో రాణించేందుకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు తోడ్పడుతుందన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యం లో అందిస్తున్న ఈ స్కాలర్ షిప్ లు విద్యార్థులకు ప్రోత్సహకమని,వచ్చే సంవత్సరంలో కూడా ఈ విధంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో జిల్లాలో 100 మినరల్ ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ ఆముద, డిఈఓ విజయేంద్రరావు,చిత్తూరు నగర డిప్యూటీ మేయర్ చంద్ర శేఖర్ , నాటా సెక్రటరీ నాగరాజు , చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడల ఫెడరేషన్ ప్రారంభించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలం లోని నిడిగుంట జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 వాలీబాల్ సెలక్షన్ క్రీడలను చిత్తూరు జడ్పిచైర్మన్ జి.శ్రీనివాసులు గ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.అందులో జాతీయ జండాకు వందనం చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్యారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.సెలక్షన్ పోటీలు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ఎస్.అంజప్ప గారిని దుశ్శాలువతో సత్కరించారు.అలాగే కరసనపల్లి సర్పంచ్ నగేష్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పలమనేరు ఎ.ఎం.సి చైర్మన్ హేమంత్ రెడ్డి గారు, పెద్దపంజాని ఎంపిపి రెడ్డప్ప గారు, జడ్పిటిసి శుస్మాకీర్తి గారు, మండలకన్వీనర్ బాగా రెడ్డి గారు, నిడిగుంట సర్పంచ్ సుబ్బారెడ్డి గారు, మండల పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాజారెడ్డి గారు, ఎమ్మీవో గారు, ఇతర ముఖ్య నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కన్వీనర్లు పనిచేయాలి

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వాటి వలన కలుగుతున్న లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా సచివాలయ కన్వీనర్లు పనిచేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. మండల కేంద్రమైన బంగారుపాళ్యంలోని ఓ కళ్యాణ మండపంలో మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలోని గ్రామ వాలంటీర్లు కొత్తగా నియమించిన సచివాలయ కన్వీనర్లతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును కూడా వక్రీకరిస్తూ ఎల్లో మీడియా సహకారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఆయా గ్రామాలలోని నాయకుల సహకారంతో కొత్తగా నియమించబడిన కన్వీనర్లు క్షుణ్ణంగా ప్రజలకు వీటిని గురించి వివరించాలన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు ఆయా గ్రామాల పరిధిలోని వాలంటీర్లను కలుపుకుని సమన్వయంతో కలిసి 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్, జిల్లా వక్ఫబోర్డు సభ్యులు ఫిరోజ్ అహ్మద్ (అన్ను) రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్ ,రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్, నాయకులు ప్రకాష్ రెడ్డి, దొరస్వామి, దత్తాత్రేయ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే కాలుష్యం నివారణ సాధ్యం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నివారించవచ్చునని హెచ్ఎం పోకల తాతయ్య అన్నారు .పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నేషనల్ గ్రీన్ కోర్ డివిజనల్ కన్వీనర్ రాజేంద్ర గ్రీన్ మాస్టర్ వెంకట సిద్ధులు ఆధ్వర్యంలో హ్యాపీ గ్రీన్ ఇయర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి రాబోవు నూతన సంవత్సరాన్ని గ్రీనీయరుగా జరుపుకొని కాలుష్య రహిత పర్యావరణానికి కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహమాలిని , రహమత్ భాష, సైదుల్లా ,గంగయ్య, శివరాజు, హనీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుట్టలను కబ్జా చేస్తున్న భూస్వాములపై చర్యలు తీసుకోవాలి

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర -బంగారుపాళ్యం: మండలంలోని జయంతి ఎస్టీ కాలనీ సమీపంలోని గుట్ట ను కొంత మంది భూస్వాములు జెసిబి ద్వారా చదును చేసి కబ్జా చేస్తున్నట్లు తెలియడంతో శనివారం సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు, పలమనేరు సిపిఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, పూతలపట్టు నియోజక వర్గం పార్టీ సభ్యులు రామమూర్తి ,నాగమ్మ లు కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు మాట్లాడుతూ బంగారుపాలెం మండలం, జయంతి ఎస్టి కాలనీ సమీపంలో ఉన్న గుట్టలో ఎస్టి కాలనీకి సంబంధించిన ప్రజలు వారి మేకలను, ఆవులను గుట్టలో మేపుకుంటూ జీవనం సాగిస్తున్న గుట్టను కొంతమంది రాజకీయ పలుకుబడితో, అధికారం బలముతో గుట్టను సదును చేసి కబ్జా చేయదానికి ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయంపై జయంతి ఎస్టి కాలనీ ప్రజలు బంగారు పాల్యం మండల తాసిల్దారుకు అర్జీ ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. జయంతి ఎస్టి కాలనీ ప్రజలు ఆవులను మేకలను పక్కన ఉన్నటువంటి అడవి లో మేపుకుంటే అధికారులు కేసులు పెడుతున్నారని వాపోయారు ప్రస్తుతం ఉన్నటువంటి గుట్టలో తరతరాలుగా మేకల కోసం ఆవులు కోసం ఉన్నటువంటి గుట్టను కబ్జా చేయడం చాలా దుర్మార్గమన్నారు .ఇప్పటికైనా మండల రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని జయంతి ఎస్టి కాలనీ సమీపంలోని గుట్టలను ,చెట్లనుసదువు చేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని జయంతి ఎస్టి కాలనీ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో జనవరి 5వ తారీఖు న బంగారు పాల్యం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జయంతి ఎస్టి కాలిన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాతృ సేవా సమితి సేవలు అభినందనీయం

- సిపిఐ జల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరంలో మాతో సేవా సమితి సేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజ్ తెలిపారు. చిత్తూరు నగరంలోని మాతృ సేవ సమితి సభ్యులు ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కరుణాకరన్ గత కొన్ని సంవత్సరాలుగా చిత్తూరు నగరంలో దహన క్రియలు చేయలేని పరిస్థితి లో ఉన్న అనాథలకు, నిరుపేదలకు మాతృ సంస్థ సేవా సమితి సభ్యులు మేము ఉన్నాము అని ముందుకొచ్చి వారి వారి సంప్రదాయ ప్రకారం సుమారు 500 నిరుపేదలను దహన క్రియలు చేస్తున్న ఏ ఆర్ ఎస్ ఐ కరుణాకర్ న్, అంబులెన్స్ రమేష్, హర్ష రెడ్డి జ్యోతిబాబు లు దానికి నిర్వహిస్తూ వస్తున్నారు. శుక్రవారం చిత్తూరు నగరానికి చెందిన మునిస్వామి అనే వృద్ధుడు మరణించడంతో మృతుని కుటుంబ సభ్యులు దహన క్రియలు చేయడానికి ముందుకు రాకపోవడంతో కమిటీ సభ్యులే నిర్వహించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత కాంగ్రెస్ భారత కమ్యూనిస్టు పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు దహన క్రియలు పాల్గొని వారిని అభినందించారు మాతృ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమంలో భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా సహకారం అందిస్తామని తెలిపారు.

కుప్పం సిడిపిఓపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - చిత్తూరు : కుప్పం ప్రాజెక్టులో అంగనవాడి వర్కర్లను వేధిస్తున్న సిడిపిఓ పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా అంతట నిరసన కార్యక్రమాలు జరిగాయని సిఐటియు జిల్లా కార్యదర్శి కే సురేంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు, పలమనేర్, పుంగనూరు, కుప్పం ప్రాజెక్టులలో మరియు మండలాల కేంద్రాల్లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టి తాహసిల్దారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కుప్పం ప్రాజెక్టులో జరుగుతున్న వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు ఉన్న హక్కులను కూడా హరిస్తూ సెలవు పెట్టే హక్కు లేదని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఒకరోజు సెలవు పెడితే నెల రోజులు జీతం కోత విధించడం దారుణం అన్నారు వర్కర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి మధ్య ఐక్యతను చెడగొట్టి మానసిక ఇబ్బందులు గురిచేస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు

రాష్ట్రాన్ని సమైక్యంగా కాపాడుదాం

విశాలాంధ్ర - గంగవరం:రాష్ట్రాన్ని సమైక్యంగా అందరూ కాపాడుకోవాలని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గంద్రజుపల్లి గ్రామంలో ఏదేమికర్మ్ అనే కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి రైతులకు విద్యుత్ మీటర్లు ఎందుకు పెడుతున్నారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు పరిపాలన ప్రస్తుత పాలనలో ఆర్థిక పరిస్థితి ఈమేరకు ఉందో మేధావులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్రంలో డీజల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటున్నారయనీ, పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్ర ఎం లో ఉన్న ధరల కు మకన్నా రూ.12 తక్కువగా ఉన్న ఉన్న విషయాన్ని మన ముఖ్యమంత్రి కి తెలీయడె మో... .ఇలాంటి ముఖ్యమంత్రి ని సాగనంపడానికి అందరూ తమను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సోమశేఖర్, ప్రతాప్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, రెడ్డి శేఖర్, రాము, రవి,గిరిధర్,రవి పాల్గొన్నారు.

ద్రావిడ విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సుల ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర - కుప్పం : ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ రెగ్యులర్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏకే వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఏపీ పీజీ సెట్-2022 లో అర్హత సాధించిన అభ్యర్థులు జనవరి 3 వ తేదీ వర్సిటీ ప్రాంగణంలో చేపట్టే స్పాట్ అడ్మిషన్ల ద్వారా పిజి కోర్సుల్లో ప్రవేశాలను పొందవచ్చని తెలిపారు. ఎం ఏ ఇంగ్లీష్, ఎంఏ తెలుగు, ఎం ఏ లింగ్విస్టిక్స్, ఎంఏ సిడిఎల్, ఎంఏ ఫోక్లోర్, ఎం ఏ హిస్టరీ, ఎంఏ ఫిలాసఫీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ, ఎంఎస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు మెరిట్ ఆధారంగా అడ్మిషన్లను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జనవరి 3 వ తేదీ స్పాట్ అడ్మిషన్లలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చని లేదా సెల్ ఫోన్ నెంబర్ 8331039620 కు సంప్రదించవచ్చు అని తెలిపారు.

సుమో టూ వీలర్ ఢీ - వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : సాకే ఊరు కు సమీపంలో ని మలుపు వద్ద శనివారం సుమో టూ వీలర్ ఢీ కొనడంతో బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామానికి చెందిన వెల్డర్ వసీమ్ ప్రమాద స్థలం లోనే మృతి చెందారు. అకస్మాత్తుగా ప్రమాదం సంభవించడంతో ఎదిగిన బిడ్డ మృతి చెంది తమ కుటుంబానికి చెందిన లోటు సంభవించిందని బాధితులు బోరున విలపిస్తున్నారు. నక్కన పల్లి గ్రామంలో అలుముకున్నాయి.

వినాయక స్వామి దేవస్థానానికి 250 బస్తాల బియ్యం వితరణ

విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గల నిత్య అన్నదానానికి సుమారు 3 లక్షలు విలువ కలిగిన 250 బియ్యం బస్తాలను పలమనేరు కు చెందిన సునీల్ (మదర్ తెరిసా ఇంజినీరింగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) వితరణ చేశారు. దాతలకు ఆలయ ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి,పర్యవేక్షకులుకోదండపాణి, బాలాజినాయుడు, గోల్డు గణేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వక్స్ బోర్డ్ సెక్రటరీకి ముస్లిం పెద్దలు ఘన సన్మానం

విశాలాంధ్ర -పలమనేరు : స్థానిక పట్టణానికి చెందిన సీనియర్ మాజీ 4వ వార్డు మెంబర్, ఇంచార్జ్ జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి వక్స్ బోర్డు సెక్రటరీగా నియమించబడిన హాజీ ఎస్ మొహిద్దీన్ భాషను వైఎస్ఆర్సిపి నాయకులు మరియు బంధు వర్గం ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు ముజ్జు, సుహేబ్ రంజిత్ షా షబ్బీర్, ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం మూడు వార్డులకు అందుబాటులో ఉన్న మదీనామసీదు నందు ముస్లిం పెద్దలు శుక్రవారం నమాజు తరువాత మసీదులో వక్స్ బోర్డు సెక్రటరీగా ఎన్నికైనందుకు హాజీ ఎస్ మొహిద్దీన్ భాషను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మసీదు నందు పట్టణంలోని కొన్ని సమస్యలు తెలపగా మర్కస్ నందు తెలిపి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్త వల్లి అక్బర్ బాషా, పటేల్, యూసఫ్ ఖాన్, రంజిత్ షా షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు.

బలిజ కులస్తుల సమావేశం

విశాలాంధ్ర -పలమనేరు : పట్టణ సమీపంలోని పి జె సి కళ్యాణ మండపం వద్ద శనివారం బలిజ కులస్తుల సమావేశాన్ని అధ్యక్ష కార్యదర్శులు పి జె సి బాబు, కిరణ్ గౌరవ అధ్యక్షులు సుధాకర్, ఆకుల గజేంద్ర ప్రసాద్ వీరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... జనవరి 26వ తేదీన12వ వార్షి కోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఫిబ్రవరి 16వ తేదీ శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేయాలని తెలి పారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బలిజ కులస్తులం దరికీ బలిజ అభ్యుదయ సేవా సంఘం తరఫున క్యాలెండర్ పంపిణీ చేయాలని తెలిపారు. ఇందుకు గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ బృందం క్యాలెండర్లను ఆహ్వాన పత్రికలు పంపిణీ చేయడానికి పెద్దలు నిర్ణయించారు. అదేవి ధంగా బలిజ కులస్తుల్లోచ దువుకు ంటున్న నిరుపేదలుగా ఉంటూ ఉన్న అలాంటి వారికి ఆర్థిక సహాయం చేయుటకు పెద్దలు నిర్ణయిం చారు.ఈ కార్యక్రమంలో దైవప్రసాద్,శంకర, కిషోర్, జానకి, కోటి, వాసు, రఘు,శ్యామ్, శివ,రవి, నరసిం హులు ,శ్రీధర్,జనార్ధన్,చంద్ర, జీవా, ధనపాల్ శ్రీధర్, గిరి,లతోపాటు బలిజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

వేమన జయంతి నిర్వహణ పట్ల హర్షం

విశాలాంధ్ర -పలమనేరు : వేమన జయంతిని జనవరి 19వ తేదీన రాష్ట్ర ఉత్సవముగా నిర్వహించాలని ప్రభుత్వం జీవో నెంబర్ 164ను విడుదల చేయడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాదం నాయుడుహర్షం ప్రకటించారు.అనేక సంవత్సరాలుగా వివిధ సాహితీ సంస్థలు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తుల మేరకు ఉత్తర్వులు విడుదల చేయడం సంతోషదాయకమన్నారు. వేమన సాహిత్యాన్ని పద్యాలను జన బా హుల్యంలోకి తీసుకెళ్లడానికిమరింత కృషి చేయాలన్నారు.

యోగి వేమారెడ్డి జయంతి

విశాలాంధ్ర -పలమనేరు : యోగి వేమారెడ్డి జయంతిని జనవరి 19న ప్రభుత్వం జరుగు విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగినదన్నారు.కావున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పలమనేరు శాసనసభ్యులు వెంకటే గౌడకి యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెంగారెడ్డి,జయప్రకాశ్ రెడ్డి, సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి, హరి గోవింద్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు పాలైన సంఘటన చెన్నై బెంగళూరు జాతీయ రహదారిలోని నల్లగాంపల్లె గ్రామం వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేపనపల్లి గ్రామానికి చెందిన పుష్ప రాజ్ కీరమందకు చెందిన కుమారి లో తమ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా అదే సమయంలో పలమనేరు వైపు నుండి చిత్తూరు వైపునకు వెళుతున్న కారు వీరి వాహనాన్ని ఢీకొట్టింది .దీంతో తీవ్రంగా గాయాలపాలైన వీరిని 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంగారుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ ఎస్ కెనాల్‌ను పూర్తిచేయండి:జనసేన

విశాలాంధ్ర- వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నెల్లూరు జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు మరియు టూరిజం శాఖ మంత్రి ఆర్కే రోజా పవన్ కళ్యాణ్ పై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో వారిపై ధ్వజమెత్తారు... పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుకి దత్తపుత్రుడని ప్యాకేజీ స్టార్ అని విమర్శించడంతో జనసేన నేతలు వీర మహిళలు నాయకురాలు తీవ్రంగా మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇసుక మద్యం, ల్యాండ్ మాఫియా, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలపై దాడులు, మహిళలపై అరాచకాలు రైతుబంధు అంటూ రైతులను మోసం చేస్తున్న, అంబటి రాంబాబు సౌజన్య సుకన్యని కలవరించుకుంటూ దమ్ము ధైర్యం ఉంటే వెంకటగిరిలో డక్కిలి మండలం ఆల్తూరుపాడు ఎస్ఎస్ లింక్ కెనాల్ ఎస్ ఎస్ కెనాల్ ని పూర్తి చేయాలని వలస పోతున్న రైతులను ఆపాలని జనసేన పార్టీ కోరుకుంటుంది. నువ్వు పాలేరు కాపు అని జగన్మోహన్ రెడ్డిగారి దగ్గర పాలేరు పనిచేసుకొని పవన్ కళ్యాణ్ గారిని విమర్శించడం చాలా దారుణమైన విషయం నీకు దమ్ము ధైర్యం ఉంటే నీ తెల్ల జుట్టుకి నల్లరంగేసి చూడు నీ పదం ఉంటుందా ఊడుతుందా తెలుస్తుంది. ఈసారి పవన్ కళ్యాణ్ గారి జోలికి వస్తే వైసిపి నాయకులు వదిలేది రోజా రెడ్డి గారు పాపం తెలుగుదేశం ప్రభుత్వం నుంచి వైసిపి ప్రభుత్వం లోకి వచ్చినప్పుడు ఎంత ప్యాకేజీ తీసుకొని వచ్చావు నీకు లాస్ట్ కి జబర్దస్త్ లో నీకు జడ్జిమెంట్ పోస్ట్ కూడా ఉండదు ఆహా ఓటిటి అల్లు అరవింద్ కి సంబంధించిందని నీకు తెలియదా బాలకృష్ణది కూడా ఒక యాంకర్ రోలే అది కూడా నీకు తెలియకుండానేనువ్వుమంత్రి పదవి ఎలా ఇచ్చాడో జగన్మోహన్ రెడ్డికే తెలియాలి.

బాధితులకు అండగా ఉంటాం: కురుగుండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి: మెరుగైన వైద్యం కోసం పైడి హర్షను చెన్నై అపోలోకు తరలింపు..కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన టిడిపి నేతలు...కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వేధింపులకు తాళలేక ఆత్మహత్యాయత్నం చేసిన నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్షను మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పరసారత్నం, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

వాయులింగేశ్వరుని సేవలో శ్రీలంక మినిస్టర్ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రసన్న రణ తుంగ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని శ్రీలంక మినిస్టర్ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రసన్న రణ తుంగ శనివారం దర్శించుకున్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై శ్రీలంక మినిస్టర్ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రసన్న రణ తుంగ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం దర్శనానికి శనివారం విచ్చేశారు. వీరికి ఆలయం వద్ద శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి ప్రత్యేక శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శేషవస్త్రంతోసత్కరించి, వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, ఏతూఒ ప్రసాద్, పిఆర్ఓ శ్రీనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ ప్రధాన అభిషేకం గురుకుల్, రాజేష్ గురుకుల్, ఆలయ అర్చకులు, అధికారులు వన్ టౌన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -వెంకటగిరి: శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంక్షేమ సేవా సంఘం .తిరుపతి జిల్లా వెంకటగిరి టౌను శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ సంక్షేమ సేవా సంఘం రెండు సంవత్సరములు పూర్తిచేసుకుని మూడో సంవత్సరంలో అడుగు పెడుతుంది... ఈ సందర్భంగా అందరూ కలిసి మన సంఘం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి.. ఇంకా ఈ సంవత్సరంలో జరగబోయే కార్యక్రమాల గురించి చర్చించుకుని అందరం కలిసి మెలిసి సంఘాన్ని మరింత ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా....అందులో భాగంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు సభ్యులందరికీ తెలియజేయుట గురించి....మనకి ముఖ్య అతిథులుగా తిరుపతికి చెందిన డాక్టర్ పి.కరుణానిధి గారు, చింతకాయల కృష్ణయ్య, జి ఎస్ ప్రసాద్ గారు, మరియు చె న్నమ శెట్టి పెంచలయ్య గారు మనకి ముఖ్య అతిథులుగా మన కార్యక్రమానికి విచ్చేస్తున్నారు.. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా కేక్ కట్ చేయడం జరుగుతుంది...ఈ కార్యక్రమాలన్నీ మహిళా డిగ్రీ కాలేజీ భ్రమరాంబ థియేటర్ పక్కన ఉదయం 11 గంటలకు 1/1/2023 2023 ఆదివారం రోజున జరగబడును... కావున అందరూ సభ్యులు కమిటీ మెంబర్లు అందరూ హాజరైపై కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

వైకుంఠ శోభితం... కళ్యాణ వెంకన్న ఆలయం..!

- వేలాది మంది భక్తులకు పూర్తయిన దర్శన ఏర్పాట్లు - ఆలయం వద్ద పోలీసులచే భద్రత కట్టుదిట్టం
- తుమ్మలగుంట పరిసరాల్లో పార్కింగ్ స్థలాల ఏర్పాటు - భక్తులను ఆకర్షిస్తున్న పుష్పాలంకరణ
- కనువిందు చేస్తున్న స్వాగతం ఆర్చిలు, తోరణాలు - నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :నూతన ఆంగ్ల సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినాలను పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సరి కొత్త శోభను సంతరించుకుంది. ఆలయ పరిసరాలతో పాటు గ్రామ శివార్ల నుంచి రంగు రంగుల విద్యుత్ దీపాలు, రక రకాల పుష్పాల అలంకరణతో అందంగా ముస్తాబైంది. భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అలాగే భక్తుల మధ్యన తోపులాట, తొక్కిసలాట చోటు చేసుకోకుండా పోలీసులచే భద్రతను కల్పిస్తున్నారు. తిరుమల వెళ్ళలేని స్థానికులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వస్తారు.

ఈ క్రమంలో గ్రామ శివార్లలోనే వాహనాల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి ఆలయం వరకు అనుమతించకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయం చుట్టు విశాలమైన స్థలం లేనందున భారీగా తరలి వచ్చే భక్తులకు క్రమ పద్ధతిలో దర్శనం కల్పించే విధంగా క్యూ లైన్లను ఏర్పాటు చేశారు.

ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణ: వైకుంఠ ద్వార దర్శనం, నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆలయం వద్దకు తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కరోనా హెచ్చరికల నేపథ్యంలో భక్తులు తప్పని సరిగా మాస్కులు ధరించాలని, సానిటైజర్ వినియోగించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి సూచించారు. ఆలయం వద్ద జరిగే ఏర్పాట్లు విషయంలో తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు శ్రమించారు. భక్తులకు మెరుగైన దర్శన భాగ్యాన్ని కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎంఆర్ పల్లి పోలీసులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

ప్రత్యేకంగా వాహనాల పార్కింగ్ స్థలాలు

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫాం ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి తుమ్మలగుంట ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మల గుంట చెరువు వద్ద పార్క్ చేసేలా పోలీసులు స్థలాలను సిద్ధం చేశారు. రద్దీ దృష్ట్యా భక్తులు అందరూ పోలీసు సిబ్బందికి సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు కోరారు.

మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- తిరుపతి : రుయా హాస్పిటల్, ఏ.పి . మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 2023 సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష యూనియన్ సభ్యులకు వైద్య ఉద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పమేయర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పరిష్కరించడానికి మేయర్ గా మా వంతు మీకు సహకారం అందించగలమని ఈ సందర్భంగా తెలిపారు. మంచి జరగాలని మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు, రుయా హాస్పిటల్ బ్రాంచ్ కార్యదర్శి ప్రభాకర్ అధ్యక్షులు సురేంద్ర , ట్రెజరర్ సురేంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్, వైస్ ప్రెసిడెంట్ వినోద్, మురళీధర్, మొహిద్దిన్, లోకేష్ బాబు ,వర్మ, మునిరత్నం, ఎస్ .వి .వైద్య కళాశాల అధ్యక్షులు వీర కిరణ్ తదితరులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి ఎన్నిక

విశాలాంధ్ర -తిరుపతి : సిపిఐ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా యువజన రంగం నుంచి నిరుద్యోగ నిర్మూలన ఉపాధి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న యువజన నాయకుడు కత్తి రవినీ సిపిఐ జిల్లా సమితి సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి మాట్లాడుతూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా నన్ను ఎన్నుకుందుకు జిల్లా సమితి కి కృతజ్ఞతలు తెలిపారు. . నిరంతరం పేదలు అనేక సమస్యలు తో ఉంటున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నాయకత్వాన ప్రభుత్వం కళ్ళు తెరిపించే పోరాటాలు నిర్వహిస్తామనితెలిపారు.నాకిచ్చిన బాధ్యత ను విస్మరించకుండా పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతామనిచెప్పారు.

ఘనంగా మన్నెం రామిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో జన్మదినోత్సవ మరియు నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో రాయలసీమ విద్యా సంస్థల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మన్నెం.రామిరెడ్డి జన్మదినం జనవరి ఒకటవ తేదీన పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి శనివారం ముందస్తు జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. మన్నెం.రామిరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కళాశాల జాతీయ సేవ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరం లో అరవై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేశారు. అనంతరం కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు చైర్మన్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మాట్లాడుతూ 1987 సంవత్సరం లో విద్యాసంస్థలను ప్రారంభించి ఎంతో మంది విద్యార్థులను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దిన ఘనత మన చైర్మన్ కు దక్కుతుందని తెలియచేసారు. కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి మరియు చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఈ నూతన సంవత్సరం బాగుండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ మన్నెం.రామసుబ్బారెడ్డి ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

చంద్రబాబును కలిసిన మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర-వెంకటగిరి: నెల్లూరు జిల్లా పర్యటన లో భాగంగా ఈరోజు కావలిలో జరిగిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీనారాచంద్ర బాబునా యుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - వెంకటగిరి : ముస్లిం మత పెద్దలు హిదాయితిల్ ఇస్లాం జామి యా మసీద్ వెంకట గిరి తిరుపతి జిల్లా మసీద్ పెద్దలు వెంకటగిరి శాసన సభ్యులు మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గౌస్ బాషా, సయ్యద్ అబూబకర్, సయ్య ద్‌చాన్ భాష షఫీ, మిగిలిన సభ్యులు నూతన సంవత్సర శుభాకాం క్షలు మీడియా ద్వారా తెలియజేశారు.

సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : సచివాల సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి హెచ్చరించారు. తిరుపతి మున్సిపల్ పరిధిలోని 17వ డివిజన్ బైరాగపట్టెడ 5,6 సచివాలయాల్లో శనివారం కమిషనర్ అనుపమ అంజలి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రభుత్వ సేవలను సకాలంలో అందించేలా ఏర్పాటుచేసిన సచివాలయాల్లో నిర్లక్ష్యం సహించరానిదన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందించేలా సచివాలయ సిబ్బంది పని చేయాలన్నారు. అన్ని అర్హతలు వుండి పథకాలు అందని వారిని గుర్తించి, వారికి పథకాల వివరాలను వివరించి అందించే భాధ్యత కూడా చేపట్టాలన్నారు. పథకాల లబ్ధిపొందుతున్న వారి వివరాలను సక్రమంగా పొందు పర్చాలన్నారు. ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలందరికి తెలిసేలా నోటీసు బోర్డులు ప్రదర్శించేలా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అనుపమ అంజలి ఆదేశాలు జారీచేసారు. అదేవిధంగా సచివాలయ పరిధిలో నెలకొన్న సమస్యల వివరాలను ఎప్పటికప్పుడు గుర్తించి తమ దృష్టికి తీసుకొస్తే, ఆయా సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత కల్పించి పరిష్కరిస్తామన్నారు. ప్రతి సోమవారం సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో వుంటూ వారి నుంచి వచ్చే సమస్యలను స్వీకరించాలని సచివాలయ సిబ్బందికి కమిషనర్ అనుపమ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట సూపర్డెంట్ పి.రవి పాల్గొన్నారు.

దేవాంగ సంక్షేమ సంగం క్యాలెండర్ ఆవిష్కరించిన ఆనం

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో... ప్రచురించిన 2023 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను... ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరులోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు త్వరలో ఈ సంఘం ద్వారా దేవాంగ సంక్షేమానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి వాటిని అమలుపరుస్తామని సంఘం నాయకులు కాళహస్తి శివకుమార్ తెలిపారు

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో మల్లు భట్టి విక్రమార్క

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని తెలంగాణ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క శనివారం దర్శించుకున్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై తెలంగాణ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం దర్శనానికి విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి ప్రత్యేక శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద , శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ శ్రీనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొలి తోట నూతన క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఆనం

విశాలాంధ్ర - వెంకటగిరి : కొలితోటలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి అమ్మవారి దేవస్థానం డక్కిలి మండలంవారి ఆధ్వర్యంలో ప్రచురించిన 2023 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్కరణల్లో.. జగనన్న దేశానికే ఆదర్శం..!

- జగన్ మామ కానుకగా.. ఈ ట్యాబ్ లు పంపిణీ- పిల్లల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపుకై సరికొత్త నిర్ణయం
- చంద్రగిరిలో రూ.9.45 కోట్ల ఖర్చుతో 2947 ట్యాబ్ లు పంపిణీ
- పాఠశాలల ఆధునీకరణ, నాణ్యమైన చదువును అందించటమే జగనన్న లక్ష్యం
- ట్యాబ్ ల పంపిణీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : విద్యాసంస్కరణల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశానికి ఆదర్శంగా నిలిచారని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడించారు. శనివారం చంద్రగిరి, తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల పరిధిలో 8వ తరగతి చదివే విద్యార్థులు అందరికీ ఆయన స్వయంగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్దే ధ్యేయంగా సరికొత్త ఆలోచనలు చేస్తున్న సీఎం జగనన్న పేద విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకై ట్యాబ్ లు ఇస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్క చెల్లెమ్మలకు అమ్మ ఒడి, ఆసరా, అభయ హస్తం, సున్నా వడ్డీ, చేయూత వంటి సంక్షేమ పథకాలను అందించిన జగనన్న వారి పిల్లల భవిష్యత్తును తన బాధ్యతగా తీసుకుని మేన మామ కానుకగా ట్యాబ్ లు పంపిణీ చేస్తున్నారన్నారు. జగన్ మామ ఇచ్చిన ట్యాబ్ లను వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

రూ.9.45 కోట్లతో 2947 ట్యాబ్ లు పంపిణీ: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని చంద్రగిరికి 706, చిన్నగొట్టిగల్లుకు 184, పాకాల 467, రామచంద్రాపురం 333, తిరుపతి రూరల్ 716, తిరుపతి అర్బన్ (మంగళం) 176, ఎర్రావారిపాళెం మండలాలకు 365 ట్యాబ్ లను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు. ఒక్క చంద్రగిరి నియోజకవర్గంకు మాత్రమే 2947 ట్యాబ్ లు, బైజూస్ కంటెంట్ కోసం ప్రభుత్వం నుంచి రూ. 9,45,63,336లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

పిల్లలు, తల్లిదండ్రుల్లో కనిపించిన ఆనందం: ఎంతో విలువైన ట్యాబ్ లు చేతికి అందగానే ఆ పిల్లలు వారి వెంట వచ్చిన తల్లి దండ్రులలో ఆనందం కనిపించింది. తమ పిల్లల భవిష్యత్తు గురించి ఇంతలా ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.